క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలను నివారించాలి



జగ్గయ్యపేట: అగ్ని ప్రమాదాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కరపత్రాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విపత్తు, స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అగ్నిమాపక వాహనాన్ని, పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి మురళీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సీఐ నాగమురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

నందిగామ: పట్టణ శివారుల్లోని పల్లగిరి గుట్టపై ఉన్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అంకురారోహణ, ధ్వజారోహణ, వాస్తు పూజ, నవగ్రహ పూజ, అగ్ని ప్రతిష్టాపన, విష్వక్సేన పూజ ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

పెనుగంచిప్రోలు: రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని సర్పంచి వేల్పుల పద్మకుమారి అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఉపసర్పంచ్ బాడిశ పాపారావు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, గ్రామ కార్యదర్శి శ్యామ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బత్తుల వెంకటనర్సు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష

వత్సవాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని సచివాలయాల మండల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి తెలిపారు. మండలంలోని గోపినేనిపాలెం, కన్నెవీడు, వత్సవాయి, కంభంపాడు, ఇందుగపల్లి, మక్కపేట, భీమవరం గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పనితీరును వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాటేపల్లి రవిరామలక్ష్మి, కొలికిపోగు వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్యా సీతమ్మ, గుడేటి శారమ్మ, భీమాల సుజాత, బాణావతు శ్రీనివాసరావు, చావా దుర్గారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు కనగాల రమేష్, చింతకుంట్ల వెంకటరెడ్డి, కాటేపల్లి రవి, రంగిశెట్టి ముత్తయ్య, వేమిరెడ్డి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎస్ఐ పాల్ దేవాలయ ప్రతిష్ఠ

బలుసుపాడు(జగ్గయ్యపేట): గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ పాల్ దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవం శనివారం జరుగుతుందని డీసీరీ చైర్మన్ చిలువూరి జయరాజు శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డయాసిస్ కార్యదర్శి రవికుమార్‌తో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, పలువురు హాజరవుతారని తెలిపారు.

అంబేడ్కర్ మహోన్నత ప్రజాస్వామిక వాది

నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వాధికార వ్యవస్థల్లో ఎన్నో చట్టాలను, ప్రజాస్వామిక విలువలను ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామిక వాది అని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం, సమాజంలో వివక్షకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తులు జ్యోతీరావు పూలే, అంబేడ్కర్ వంటి వారిని కూడా కొందరు కులానికి, మతానికి పరిమితం చేసి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటరులో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాధికారం లేకుండా దళితులు ఎదుర్కొంటున్న ఏ ఒక్క మౌలిక సమస్య పరిష్కారం కాదని భావించిన అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాణం ద్వారా బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. పట్టణ పరిధిలోని అనాసాగరం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నాయకులు గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, గరికపాటి భాస్కరం, పాకాలపాటి కిరణ్, కరి రవీంద్ర, జాఫర్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, మారం అమరయ్య, పిల్లి జయరాజు, చాపల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘన నివాళి

నందిగామ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. పలువురు రాజకీయ పక్షాల నాయకులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రవీంద్రరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటరులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నందిగామ పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు మండలంలో...

మండలంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దాదాపు ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కంచికచర్లలో...

కంచికచర్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ మలక్ బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకరరావు, ఏపీఎం భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు. అరుంధతీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సీఐ ఐవీ నాగేంద్రకుమార్, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల మధుబాబు, శేషం మధుబాబు తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచి వేల్పుల సునీత, ఈఓపీఆర్డీ కనగాల రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ వేమా సురేష్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరిటాలలో సర్పంచి ఆనందజ్యోత్స్న, గండేపల్లిలో సర్పంచి రవికుమార్, కీసరలో పేరం నర్సమ్మ, ఎస్.అమరవరంలో సర్పంచి సీతారాం తదితరులు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. మండలంలోని పరిటాల, కొత్తపేట గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. వెయ్యిమందికి అన్న సమారాధన చేశారు.

అంబేడ్కర్‌నగర్, సంజీవ్‌నగర్‌కు చెందిన అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులు 200 బైక్‌లతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

వీరులపాడులో...

వీరులపాడు: మండలంలోని పెద్దాపురం గ్రామ వార్డు సచివాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ కోటేరు లక్ష్మి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జుజ్జూరు గ్రామంలో సర్పంచ్ రమావత్ కోటి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతిలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ జంగా కోటిరెడ్డి, అల్లూరులో సర్పంచ్ బందెల రాణి, మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, పొన్నవరంలో సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, బోడవాడ, జమ్మవరం గ్రామాల్లో సర్పంచ్ శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, వెల్లంకిలో సర్పంచ్ హుసేన్‌బీ, ఎంపీటీసీ సభ్యుడు వేమిరెడ్డి కోటేశ్వరి, నరసింహారావుపాలెంలో సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, చెన్నారావుపాలెంలో సర్పంచ్ పత్తిపాటి మల్లికార్జునరావు, చట్టన్నవరంలో సర్పంచ్ చలమల దుర్గారావు, చౌటపల్లిలో పల్లెపోగు పుల్లయ్య, దొడ్డదేవరపాడు గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు, సర్పంచ్ రామకృష్ణ, వి.అన్నవరంలో సర్పంచ్ జమ్ముల వరబాబు, కొణతాలపల్లిలో సర్పంచ్ నంద్రు సౌజన్య, ఎంపీటీసీ అయిలూరి వెంకట్రావమ్మ, జగన్నాధపురంలో సర్పంచ్ బండి విజయ్ పాల్‌రెడ్డి, తాటిగుమ్మిలో సర్పంచ్ పలకా మోహన్ రెడ్డి, గూడెంమాధవరంలో సర్పంచ్ బండి సునీత, ఎంపీటీసీ బండి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు: అంబేడ్కర్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక తూర్పు బజారులోని మూడు విగ్రహాల సెంటర్‌లో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీతిరుపతమ్మ ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, సొసైటీ అధ్యక్షుడు గింజుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు టౌన్ సెంటర్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఎస్ఐ హరిప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జంగం వీరమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, యూత్ సభ్యులు జంగం కాశేశ్వరరావు పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. నవాబుపేటలో విద్యుత్‌శాఖ ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఈ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. కొణకంచిలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి కె.వాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనెల దేవి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు. తోటచర్లలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, కొళ్లికూళ్ల సొసైటీ అధ్యక్షుడు కె.ముక్కంటి పాల్గొన్నారు.

వత్సవాయిలో...

వత్సవాయి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీటీ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ మాధవి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈవో ఎల్.నాగరాజు, సచివాలయాల వద్ద సర్పంచులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వత్సవాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, మక్కపేట ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. వత్సవాయి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొలికపోగు వెంకటేశ్వర్లు, కాటేపల్లి రవిరామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యవస్థలకు దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

జగ్గయ్యపేట: అపార జ్ఞానశీలి, దేశంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక వ్యవస్థలకు దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని క్రిస్టియన్‌పేట, సత్యనారాయణపురం, రైతు బజార్‌లోని అంబేడ్కర్ విగ్రహాలకు శుక్రవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనానికి వ్యతిరేకంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా, రాజ్యాంగ రూపకర్తగా ఆయన దేశానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు పాకాలపాటి సుందరమ్మ, వట్టెం మనోహర్, పందుల రోశయ్య, ఆయా అనుబంధ విభాగాల కన్వీనర్లు గోగుల వెంకయ్య, పరంధామం, బద్దు నాయక్, కొండ, మొహిద్దీన్, పెంటి శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ బ్రహ్మం, రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట క్రిస్టియన్ పేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉదయభాను

చిల్లకల్లులో...

గ్రామంలోని అంజనా యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్ఐ దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనుమంచిపల్లిలో సర్పంచ్ పానుగంటి త్రివేణి, గౌరవరంలో సొసైటీ చైర్మన్ బాలసైదా, గండ్రాయిలో సర్పంచ్ కొత్తపల్లి లూర్దుమేరి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘ నాయకుడు తూమాటి కృష్ణమాచారి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.



నందిగామ ఆర్డీవో కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఆర్డీవో రవీంద్రరావు



పెనుగంచిప్రోలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు



పెద్దాపురంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి

డాక్టర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ

నందిగామ: ఒకరు రాజ్యాంగ నిర్మాత, మరొకరు రైతు బాంధవుడు... అటువంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటుచేయడం అభినందనీయమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. నందిగామ మండల పరిధిలో ఉన్న జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన మాగల్లు ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయా కార్యక్రమాలలో కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గుంటి ఆశాజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు దేవినేని రామారావు, మేడా కోటేశ్వరరావు, పోలుబోయిన వెంకటనారాయణ, కొత్రపాటి అచ్చారావు, లగడపాటి వీరయ్య, ఉమామహేశ్వర రావు, నల్లపు సునీత, కనగాల వెంకటేశ్వరావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

కంచికచర్లలో 'మా నమ్మకం నువ్వే జగన్'

కంచికచర్ల: స్థానిక అంబేడ్కర్ నగర్, అరుంధతీనగర్‌లతో పాటు పలు కాలనీలలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. సర్పంచి వేల్పుల సునీత, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెండ్యాలలో ఎంపీపీ షేక్ మలక్ బషీర్, కీసరలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, సర్పంచి పేరం నర్సమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటి తలుపులపై యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, మోగులూరులో సొసైటీ అధ్యక్షుడు బండి జానకిరామయ్య, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఎస్.అమరవరంలో సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, సర్పంచి కోదాటి సీతారాం, గండేపల్లిలో సర్పంచి బొక్కా రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, పరిటాల రాము, దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, బండారుపల్లి నాగపుష్పలీల, మాడుగుల మధుబాబు, పాపట్ల సీత తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో...

వీరులపాడు: మండలంలోని చౌటపల్లి, చట్టన్నవరం, దొడ్డదేవరపాడుతో పాటు ఆయా గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ గృహ యజమానుల అనుమతితో ఇళ్లకు, ఫోన్‌లకు స్టిక్కర్‌లు అంటించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చలమల దుర్గారావు, చంద్యాల రామకృష్ణ, పల్లెపోగు పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పెనుగంచిప్రోలు: గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కార్యాలయాన్ని శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం అని అంబేడ్కర్ చెప్పారన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్.వందన్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్, జిల్లా నాయకులు శామ్యూల్‌కుమార్, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కంచికచర్ల: ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని నందిగామ రూరల్ సర్కిల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం అను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం.సురేష్‌బాబు సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

అన్నదానానికి రూ.54 వేలు విరాళం

పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం గుంటూరుకు చెందిన రెడ్డిబత్తిన ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.54 వేలు ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మండవ చంద్రకాంత్, తిరుపతమ్మ దంపతులు రూ.10,116 అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు కోలా రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ చైర్మన్‌కు విరాళం నగదు అందిస్తున్న దాతలు

అదనపు కట్నం వేధింపులపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న భర్తపై మహిళ విజయవాడ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం కేసు నమోదు చేశారు. వించిపేట ఇస్మాయిల్ వీధికి చెందిన గూడపాటి సుప్రియకు గుడివాడకు చెందిన రామారావుతో 2014లో వివాహమైంది. రామారావు రైల్వేలో ఉద్యోగం చేస్తుంటాడు. వివాహ సమయంలో భారీగా కట్నం, ఇతర లాంఛనాలు ఇచ్చారు. వివాహం అనంతరం పంజాసెంటర్‌లోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. సుప్రియ 186 సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా ఉద్యోగం చేస్తోంది. కొంత కాలంగా రామారావు ఇతరులతో వివాహేతర సంబంధాలు అంటకడుతూ భార్యను వేధింపులకు గురి చేయసాగాడు. ఇటీవల పుట్టింటికి వెళ్లి అదనపు కట్నం తీసుకురావాలని వేధించడంతో బాధితురాలు పుట్టింటికి చేరింది. భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పుల్లయ్య మృతికి ఎమ్మెల్సీ సంతాపం

గండేపల్లి(కంచికచర్ల): గండేపల్లి సీఎస్ఐ చర్చి కౌన్సిల్ సభ్యుడు బొక్కా జాన్ పుల్లయ్య(65) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ జాన్ పుల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి బొక్కా రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచి సుబ్బారావు, నాయకులు మేర్లిన్, ఎం.సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు, వేల్పుల రమేష్‌బాబు, పాస్టర్ జాన్ కోటేశ్వరరావు ఉన్నారు.

మాకూ టైం వచ్చింది!



పట్టణంలోని ఓ దుకాణంలో సిద్ధమవుతున్న కూలర్లు

మాకూ టైం వచ్చింది. ఇప్పుడు నడుస్తున్నది మా కాలం...అంటున్నారు కూలర్ల విక్రేతలు. గత నాలుగు రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటిపోయాయి.ఈ నేపథ్యంలో ఎండ తాపాన్ని తట్టుకునేందుకు పేద మధ్యతరగతి ప్రజలు వినియోగించే కూలర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. వ్యాపారస్తులు కూడా వినియోగదారుల అవసరాలకు తగినట్లుగా కంపెనీ కూలర్లతో పాటు విడి సామగ్రితో స్వయంగా కూలర్లను తయారుచేసి విక్రయిస్తున్నారు. భానుడి తాపాన్ని తట్టుకునేందుకు సామాన్యులు చౌకగా వచ్చే లోకల్ మేడ్ కూలర్లనే ఎక్కువగా వాడుతున్నారు. మధ్యతరగతి వారు పలు రకాల కంపెనీ కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఇక సంపన్నులు ఏసీలను వీడి బయటికి రాలేని పరిస్థితి కనిపిస్తోంది. ఏది ఏమైనా గత నాలుగు రోజులుగా పెరిగిన ఎండల కారణంగా వ్యాపారం బాగుందని ఓ కూలర్ షాప్ యజమాని తెలిపారు. –నందిగామ